ప్రజాశక్తి
శుక్రవారం 25 ఏప్రిల్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న చుండూరి రంగారావు

నల్లబర్లీ పొగాకుకు
గిట్టుబాటు ధర కల్పించాలి

- క్వింటాకు రూ.15 వేలు మద్దతు ధర ఇవ్వాలి
- పొగాకు బోర్డు పరిధిలోకి బర్లీ పొగాకును తేవాలి
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకు కు గిట్టుబాటు ధర కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకు రైతుల పట్ల వ్యాపారులు దుర్మార్గంగా వ్యవహరించి.. దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది నల్లబర్లీ పొగాకును సరాసరిన రూ.15 వేలకు కొనుగోలు చేస్తే, ఈ ఏడాది మాత్రం కేవలం రూ.3 వేల నుండి రూ.4 వేలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇదేమని ప్రశ్నిస్తే అధిక విస్తీర్ణంలో సాగు చేశారని, అంతర్జాతీయంగా బర్లీ పొగాకు డిమాండ్ లేదంటూ.. మోస పూరిత మాటలను చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక విస్తీర్ణంలో సాగు చేయమన్నది కార్పొరేట్ తొత్తులే కదా.? అని ప్రశ్నించారు. సమావేశానికి అతిథిగా హాజరైన నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో బర్లీ పొగాకును సాగు చేసింది ▶ 3లో

దొరకని క్లూ..!

- వీరయ్య హత్యపై దర్యాప్తు స్థితి ఇదీ..
- మళ్లీ సంఘటనా స్థలానికి ఎస్పీ దామోదర్
- భూవ్యవహారాల లోతుల్లోకి వెళితే లభించే అవకాశం.?





ఘటనాస్థలంలో పరిశీలించి.. స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ ఎంపిపి వీరయ్య చౌదరి హత్య కేసులో ఇంకా క్లూ దొరకలేదు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరన్న దానిపై ఇంకా ఓ స్పష్టతకు రాలేకపోతున్నారు. చిన్న ఆచూకీ కూడా దొరకలేదు. ఏ ఆధారం లభించలేదు. దీంతో ఈ కేసుపై పోలీసు యంత్రాంగం మొత్తం తర్జన భర్జన పడుతోంది. ఈ హత్యపై సిఎం చంద్రబాబు కూడా తీవ్రంగానే స్పందించారు. అమ్మనబ్రోలు వచ్చి వీరయ్యకు నివాళులర్పించారు. కుటుంబీలను ఓదార్చారు. వారి నుంచి కూడా వివరాలు అడిగారు. ఎక్కడా ఏమీ ఆనవాళ్లు దొరకలేదు. మరోవైపు జిల్లా నేతలకూ ఈ కేసు విస్మయం కలిగిస్తోంది. హంతకులు ఎవరన్న దానిపై నేతలు కూడా అయోమయంలో పడ్డారు. పోలీసుల నుంచి ఏమైనా క్లూ దొరుకుతుందా? అని నిరంతరం ఆరా తీస్తూనే ఉన్నారు. కేసులో పురోగతి కనిపించడం లేదు. కనీసం క్రైం సీన్ తయారీకి కూడా ఎటువంటి ఆనవాళ్లు ▶ 3లో



చీరాలలో ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

చీరాల ఎమ్మెల్యే కొండయ్య ▶ 8లో



నాటిక పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

'పది' ఫలితాల్లో
ప్రభుత్వ విద్యార్థుల ప్రభంజనం

- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలు
- సర్కారు బడుల్లోనూ అత్యధికంగా 596 మార్కులు..



యద్దనపూడి జెడ్‌పి విద్యార్థి శ్రీనాథ్‌ని అభినందిస్తున్న డిఇఒ పురుషోత్తం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించారు. గత సంవత్సరం జిల్లాలో తొమ్మిది పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 12 పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సజ్జా దివ్యశ్రీ 596 మార్కులు, పెసర్లంక జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని త్రిపురనేని సుహిత 594 మార్కులు, ఈపురుపాలెం, చెరుకూరు, శంకవరప్పాడు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఊట్ల హిమబిందు, నెల్లూరి మహాలక్ష్మి, భూపతి తేజస్వంత్ 592 మార్కులు సాధించారు. వెదుళ్ళపల్లి బధిరుల పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. యద్దనపూడి ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయం బాలికలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పోలూరు, అనంతవరం, కూచిపూడి, చిమ్మిరిబండ, మైలవరం, బొబ్బేపల్లి, పెద్దవరం, పిరట్లంక, చవిటిపాలెం ఉన్నత పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఈపురుపాలెం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి పి.వెంకట నాగసాయి సంతోష్ 591 మార్కులు సాధించాడు. కాగా జిల్లాలోని 58 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి.

సమాజ చైతన్యానికి
నాటక రంగం కృషి

- 'తెలుగు రాష్ట్రాల' నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఆర్థిక మూలాలే ప్రధానంగా భావిస్తున్న నేటి సమాజాన్ని చైతన్యపర్చేందుకు నాటక రంగం కృషి చేస్తోందని రోటరీ 3150 జిల్లా గవర్నర్ కె.శరత్‌చౌదరి అన్నారు. శ్రీకారం స్వచ్ఛంద సేవా సంస్థ, రోటరీ క్లబ్ సౌజన్యంతో శ్రీకారం, రోటరీ కళాపరిషత్ 15వ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు మార్టూరులో గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా నటరాజ పూజతో ప్రారంభించగా శ్రీకారం గౌరవ అధ్యక్షులు, ఎఫర్ట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు, కార్యదర్శి జాష్టి అనురాధ, వేదిక ఉపాధ్యక్షులు పివి మల్లికార్జునరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. రోటరీ గవర్నర్ నాటిక పోటీలు ప్రారంభించారు. విజయవాడ న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎంఎస్.చౌదరి రచించి, దర్శకత్వం వహించిన కపిరాజు నాటిక వీక్షకులను ఆలోచింపజేసింది. పొన్నూరు రసఝరి ఆధ్వర్యంలో వైఎస్ కష్ణేశ్వరరావు దర్శకత్వంలో పిన్నమనేని మత్యుంజయరావు రచించిన 'గురి తప్పిన వేట' నాటిక నేటి సమాజంలో అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే వారికి కనువిప్పు కలిగించేలా కళాకారులు ప్రదర్శించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. విజయవాడ యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ▶ 2లో

సమాజ చైతన్యానికి నాటక రంగం కృషి

(మొదటిపేజీ తరువాయి)


ఆశ వాసు దర్శకత్వంలో పిటి మాధవ్ రచించిన '27వ మైలు రాయి' నాటిక ఆలోచింపజేసింది. 1993లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రచించిన నాటికలో 'నిజం గెలుస్తుందన్నది నిజమే కానీ గెలిచేదంతా నిజం కాదు' అనే ప్రధాన అంశం ఆధారంగా రాయబడిన నాటికలో న్యాయవాదులు సమాజానికి కీడు చేసే కేసులు వాదించకుండా ఉండటమే ఉత్తమం అనే సందేశాన్ని వీక్షకుల హృదయాల్లోకి చేరేలా కళాకారులు ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. మార్టూరు రోటరీ క్లబ్, శ్రీకారం కళాపరిషత్ ఆధ్వర్యంలో ఎస్ జయరావు దర్శకత్వంలో జెవి మోహనరావు రచించిన 'యాభై కోట్లు... ఆ తర్వాత' నాటిక ప్రేక్షకులను ఆలోచింపచేసింది. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుమాల కోటేశ్వరరావు, మాదాల సాంబశివరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, ఎలక్ట్ అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, చెరుకూరి అంజిబాబు, ఎం ఈశ్వరప్రసాద్, ఖాజా హుస్సేన్, తాళ్లూరి సాంబశివరావు, ఖాజారావు పాల్గొన్నారు.

నేడు ప్రదర్శించే నాటికలు

కలకలూరు శ్రీ సాయి ఆర్ట్స్ ఆధ్వర్యంలో గోపరాజు విజయ్ దర్శకత్వంలో పిటి మాధవ్ రచించిన 'జనరల్ బోగీలు', విశాఖపట్నం శ్రీ చైతన్య కళా స్రవంతి ఆధ్వర్యంలో బాలాజీనాయక్ దర్శకత్వలో పిన్నమనేని మత్యుంజయరావు రచించిన '(ఆ) సత్యం', వీరన్నపాలెం కళానికేతన్ ఆధ్వర్యంలో వైబి.చౌదరి దర్శకత్వంలో శ్రీఅగస్త్య రచించిన 'ఋతువు లేని కాలం' నాటికలు శుక్రవారం ప్రదర్శించనున్నారు.

బొడ్డు రామారావుకు ఉత్తమ సర్పంచ్ అవార్డు

ప్రజాశక్తి-సంతనూతలపాడు



అవార్డును అందుకుంటున్న బొడ్డు రామారావు

పలు రంగాల్లో ఉత్తమ సేవలను అందిస్తూ గ్రామ అభ్యున్నతిపై కృషి చేస్తున్న మండలంలోని చంద్రపాలెం గ్రామ సర్పంచి బొడ్డు రామారావు ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురస్కార్ అవార్డును అందుకున్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో గురువారం ప్రారంభమైన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకల్లో చంద్రపాలెం సర్పంచ్ బొడ్డు రామారావుకు ఒంగోలు నగరపాలక కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీలు ఈ అవార్డును అందజేశారు. గ్రామ స్వరాజ్ సాధన సమితి, నేషనల్ లోకల్ ప్రభుత్వ చాంబర్ జాతీయ కార్యదర్శి జి వీరభద్రాచారి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం సంజీవరావుపేట బీసీ బాయ్స్ హాస్టల్‌లో 9 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 9 మంది మొదటి శ్రేణిలో పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ముండ్లపాడు ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో 33 మంది పరీక్షలు రాయగా 33 మంది నూటికి నూరు శాతం పాస్ అయ్యారు. రాచర్ల మండలం ఎడవల్లి బీసీ బాయ్స్ హాస్టల్‌లో 9 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారు. అనుములవీడు బీసీ బాయ్స్ హాస్టల్‌లో నలుగురు విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు పాసయ్యారు.

నోటీసు

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో

ఐ. ఏ. నెం.82/2024 ఇన్ ఏ.యస్. నెం.40/2023

కొదమల యూనిస్ శ్యామల ...పిటీషనరు/అప్పిలెంట్

వర్సెస్

గుంటు జాకబ్ మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు :

దాసరి అనుర్వేష్ తండ్రి: లేటు దేవ ప్రసాద్
ఆర్/ఓ. నక్కల తిప్ప, కనిగిరి టౌన్ & మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పీల్ లో మీ తండ్రిగారు అయిన 4వ రెస్పాండెంట్ చనిపోయినందున మిమ్మల్ని వారసునిగా చేర్చమని పిటీషన్ దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారి నిమిత్తం వాయిదా తేదీ: 01.05.2025 న వేసియున్నారు. ఆరోజు ఉదయం గం 10.30 నీ లకు పై కోర్టు ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనియెడల మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 01.05.2025

ఇట్లు
గడ్డి శ్రీనివాసులు,
వాది తరపు న్యాయవాది,
దర్శి, ప్రకాశం జిల్లా.
సెల్: 9441125875

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No: 219/2023 in O.S. No: 147/2015

వరికూటి శిరీష వగైరాలు ...పిటిషనర్లు

వర్సెస్

రామినేని రాజేంద్ర ప్రసాదు వగైరాలు ...రెస్పాండెంట్స్

TO,

R5 రామినేని మహాలక్ష్మి,
భర్త బాబు రాజేంద్ర ప్రసాదు.
R6. రామినేని కృష్ణ చైతన్య,
తండ్రి బాబు రాజేంద్ర ప్రసాదు.
R7. రామినేని లావణ్య
తండ్రి బాబు రాజేంద్ర ప్రసాదు.
వీరందరిదీ ప్రస్తుత నివాసం: రావినూతల గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబర్ పిటిషనర్లు పిటీషను పరిహారము కోరి మీపై పిటీషను దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తే:05-05-2025 దిన ఉదయం గం. 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేకున్నా మీకు పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

దరిశి
తేదీ:25-04-2025
వాయిదా తేదీ: 05-05-2025.

ఇట్లు
వడ్డమాని శ్రీనివాస శాస్త్రి,
అడ్వకేటు,
దరిశి, ప్రకాశం జిల్లా.
Cell: 9440109385.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No:220/2023 in O.S. No:147/2015

వరికూటి శిరీష వగైరాలు ...పిటిషనర్లు

వర్సెస్

రామినేని రాజేంద్ర ప్రసాదు వగైరాలు ...రెస్పాండెంట్స్

TO,

R5: రామినేని మహాలక్ష్మి,
భర్త బాబు రాజేంద్ర ప్రసాదు,
R6: రామినేని కృష్ణ చైతన్య,
తండ్రి బాబు రాజేంద్ర ప్రసాదు.
R7: రామినేని లావణ్య
తండ్రి బాబు రాజేంద్ర ప్రసాదు.
వీరందరిదీ ప్రస్తుత నివాసం: రావినూతల గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబర్ పిటిషనర్లు పిటీషను పరిహారము కోరి మీపై పిటీషను దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తే:05-05-2025 దిన ఉదయం గం. 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేకున్నా మీకు పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

దరిశి
తేదీ:25-04-2025
వాయిదా తేదీ:05-05-2025

ఇట్లు
వడ్డమాని శ్రీనివాస శాస్త్రి,
అడ్వకేటు,
దరిశి, ప్రకాశం జిల్లా.
Cell:9440109385.

దావా నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 652/2023

D. డేవిడ్ వగైరా ...వాదులు

మరియు

P. మసరత్ ఖాన్ వగైరా ...ప్రతివాదులు

To.

D2: రావెల డేవిడ్ విక్టర్ పాల్, S/o. జోసఫ్,
కాజీపురం గ్రామం, బేస్తవారిపేట మండలం.
D4: రావెల దివ్యపాల్, W/o. డేవిడ్ విక్టర్ పాల్,
2వ లైను, క్లేపేట, ఒంగోలు.

పై నెంబరులోని వాదులు షెడ్యూలు ఆస్తిని అడ్డు ఆటంకములు కలుగవేయకుండా పర్మినెంటు ఇంజక్షన్ పరిహార నిమిత్తం దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తే:2-5-2025ది కు వాయిదా యున్నది. కనుక వాయిదా రోజున ఉదయం గం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 2-5-2025

ఇట్లు
ఎం. అజయ్ బాబు,
జి. రామ్మూర్తి,
వై. మౌనిక
వాదుల తరపు న్యాయవాదులు,
ఆర్.పి. రోడ్డు, ఒంగోలు.

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No. 420/23 in O.S.No. 652/2023

D. డేవిడ్ వగైరా ...వాదులు/పిటీషనర్లు

మరియు

P. మసరత్ ఖాన్ వగైరా ..ప్రతివాదులు/రెస్పాండెంట్లు

To.

R2: రావెల డేవిడ్ విక్టర్ పాల్, S/o. జోసఫ్,
కాజీపురం గ్రామం, బేస్తవారిపేట మండలం.
R4: రావెల దివ్యపాల్, W/o. డేవిడ్ విక్టర్ పాల్,
2వ లైను, క్లేపేట, ఒంగోలు.

పై నెంబరులోని పిటీషనర్లు షెడ్యూలు ఆస్తికి అడ్డు ఆటంకములు కలుగజేయకుండా పర్మినెంటు ఇంజక్షన్ పరిహారముల నిమిత్తం దావా చేసి దావా తీర్మానమయ్యే వరకు టెంపరరీ ఇంజక్షన్ ఉత్తర్వుల కొరకు పిటీషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తే: 2-5-2025ది నకు వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని మీ అడ్వకేట్ వారి ద్వారా గాని పై కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 2-5-2025

ఇట్లు
ఎం. అజయ్ బాబు,
జి. రామ్మూర్తి,
వై. మౌనిక
పిటీషనర్ల తరపు న్యాయవాదులు,
ఆర్.పి. రోడ్డు, ఒంగోలు.

టెండరు ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, అమృతలూరు

ఆర్.సి.నం. 07/2025 **తేదీ 23.4.25**

బాపట్ల జిల్లా, అమృతలూరు మండలం, అమృతలూరు గ్రామపంచాయతీ కార్యాలయానికి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా అవసరమైన సామాన్లు సరఫరా చేయుటకు సీల్ వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయము నందు ది.28.4.25 తేదీ మధ్యాహ్నం 3.00 గం ॥ లకు స్వీకరించబడి అదే రోజు 3.30 నిమిషాలకు అప్పటికే హాజరైన టెండర్ దారుల సమక్షంలో తెరవబడును. టెండర్ దాఖలు చేయువారు తగిన ధరావత్తు చెల్లించి రసీదును పొంది టెండర్‌కు జతపరచవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. టెండర్లు తిరస్కరించుటకు ఆమోదించుటకు పూర్తి అధికారం పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళలో తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరము	ధరావత్తు
1.	2025 - 26 సం॥నకు కరెంటు సామాన్లు సరఫరా చేయుటకు	100
2.	2025 - 26 సం॥నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	100
3.	2025 - 26 సం॥నకు చేతి పంపు సామాన్లు సరఫరా చేయుటకు	100
4.	2025 - 26 సం॥నకు పి ఎ డబ్ల్యూ ఎస్ సామాను సరఫరా చేయుటకు	100
5.	2025 - 26 సం॥నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు	100
6.	2025 - 26 సం॥నకు స్వీపర్లుగా పనిచేయుటకు - 5	100
7.	2025 - 26 సం॥నకు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేయటకు - 1	100
8.	2025 - 26 సం॥నకు ఎలక్ట్రీషన్ గా పనిచేయటుకు - 1	100
9.	2025 - 26 సం॥నకు నైట్ వాచ్మెన్ గా పనిచేయుటకు - 1	100
10.	2025 - 26 సం॥టీ డబ్ల్యూ ఎస్ ఆపరేటర్ గా పని చేయుటకు - 1	100
11.	2025 - 26 సం॥పిడబ్ల్యూఎస్ ప్లంబర్ గా పని చేయుటకు - 1	100
12.	2025 - 26 సం॥నకు పార్కింగ్ ఆర్ సి సిమెంటు బల్లలు సరఫరా చేయుటకు	100

స్థలం:: అమృతలూరు.

సం॥ సిహెచ్ బాలకృష్ణ మూర్తి
పంచాయతీ కార్యదర్శి అమృతలూరు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం: 24/2024

కోలగట్ల పెద్ద వెంకటరెడ్డి ...పిటీషనర్

వర్సెస్

కోలగట్ల రమణమ్మ మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

టు,
రెస్పాండెంట్ నెం:2
పొందుగుల వెంకటరెడ్డి
తండ్రి: వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేశ్వరరెడ్డి
నివాసం: సిద్ధినాయునిపల్లి గ్రామం
పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల ఐ.పి. 24/2024 పిటీషన్‌లో కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలాయాపన చేయుచున్నారు. అందు వలన శ్రీ కోర్టు వారు పై పిటీషన్‌లో మీ యొక్క నోటీసులు నిమిత్తం తేదీ: 08-05-2025 వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పై కేసు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 08-05-2025

మధిరె శ్రీరామిరెడ్డి,
పిటీషనర్ తరపు న్యాయవాది
భాష్యం స్కూల్ రోడ్డు,
ఎన్.ఎస్.నగర్, 4వ లైన్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
సెల్: 9440183063.

Notice

IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION) :: TENALI
CREDITOR I.P.No.28/2023

Between:

Chennam Ramanjaneyulu ...Petitioner

And

Kammela Venkata Samba Siva Rao (Died) & Others ...Respondents

To,

R-3: Marella Dhana Sree, W/o. Yedukondalu, R/o. Kolaphalam Village, Nizampatnam Mandal, Bapatla Dt.
R-4: Annamaneni Parvathy, W/o. Sivaiah, R/o. 3-100/1, Pesarlanka Village, Kolluru Mandal, Bapatla Dt.
R-5: Dhulipalla Jaya Lakshmi, W/o. Venkata Kasi Vishwanath, R/o. Door No. 48-6/2-6, Opp ESI Hosp. Gunadala, Vijayawada, NTR Dt.

పై నెంబరు క్రెడిటారు ఐ.పి.లో 3 నుండి 5 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీ కోర్టు వారు ది.28-04-2025 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:28-04-2025

పరిశా రవీంద్ర బాబు,
కరేటి శ్రీనివాసరావు,
చిట్టా శారదా,
పిటీషనర్లు తరపు న్యాయవాదులు,
తెనాలి, గుంటూరు జిల్లా.
సెల్: 9848356442

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 162/2019

Between :

రేగుల బ్రహ్మేంద్ర కుమార్ ...వాది

Vs

ఉన్నం శేఖర్ (Died) LRS
ఉన్నం వెంకట మహాలక్ష్మమ్మ వగైరాలు ... ప్రతివాదులు

TO

1. ఉన్నం వెంకట మహాలక్ష్మమ్మ W/o లేటు కోటేశ్వరరావు (2వ ప్రతివాది)
2. ఉన్నం ప్రతిద W/o లేటు శేఖర్ (3వ ప్రతివాది)
3. ఉన్నం విక్కి S/o లేటు శేఖర్ (4వ ప్రతివాది)
4. ఉన్నం వెంకట సాయి D/o లేటు శేఖర్ (5వ ప్రతివాది)

2 to 5 ప్రతివాదులు R/o ప్రతివాదులు తెల్లబాడు గ్రామం మరియు పోస్టు, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఒంగోలు (డిఎంసి)

పై నంబరు దావాను వాది దావా పరిహారముల పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2 to 5 ప్రతివాదులు అయిన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీకోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములో ఉన్న ఎడల 09.5.2025వ తేది ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి
తేది 24.4.2025

ఇట్లు
పంచాగ్నుల రమేష్
వాది తరపు అడ్వకేట్, అద్దంకి,బాపట్ల జిల్లా.
సెల్ నెం 9948788290

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

మాజీమంత్రి, పీఏసీ సభ్యులు ఆదిమూలపు సురేష్

కొండపి పొగాకు వేలం కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-కొండపి

మార్కెట్‌లో పోటీతత్వం పెంచి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం కొండపి పొగాకు బోర్డును ఆయన సందర్శించి, బోర్డు అధికారులు, వ్యాపారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పొగాకు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు విలవిలాడుతున్నారని పొగాకు రైతులకు పెట్టుబడి అధికంగా కావడం ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మద్దతు ధర కల్పించేలా వైసీపీ పోరాటం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతులు విలవిలలాడుతున్నారని అన్నారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వాలు రైతులు పక్షాల నిలబడి గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



వేలం నిర్వహణాధికారితో మాట్లాడుతున్న సురేష్

మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాలి: చుండూరి రవిబాబు

మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పొగాకు రైతులను ఆదుకోవాలని వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు డిమాండ్ చేశారు. లేకుంటే పొగాకు రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తొందరపడి తక్కువ ధరలకు పంటను అమ్ముకోవద్దన్నారు. అవసరమైతే వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండగా నిలబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, కొండపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, కొండపి పొగాకు ఉత్పత్తిదారుల అధ్యక్షుడు నాగినేని భాస్కర్ చౌదరి, ఉపాధ్యక్షుడు బొక్కిసం సుబ్బారావు, స్టేట్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రెటరీ రియాజ్, రైతు విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ రామచంద్ర రావు, జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ మాచేపల్లి నాగయ్య, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు పుట్టా వెంకటరావు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు షేక్ వన్నూరు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదానికి గురైన బస్సు

కొండను ఢీకొన్న కర్ణాటక బస్సు

శ్రీశైలం వెళ్తుండగా ఘాట్ రోడ్డులో ప్రమాదం

30 మందికి గాయాలు, డ్రైవర్ పరిస్థితి విషమం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కర్ణాటకకు చెందిన ప్రైవేటు బస్సు శ్రీశైలం వెళ్తూ ఘాట్ రోడ్డులో గురువారం చిన్నారుట్ల సమీపంలో కొండను ఢీకొంది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 30 మందికి గాయాలయ్యాయి. డ్రైవర్ తీవ్రంగా గాయపడడంతో పరిస్థితి విషమంగా మారింది. ఆయనను హుటాహుటిన సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అందజేశారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు తరలించారు. బస్సుకు బ్రేక్ ఫెయిల్ కావడంతో డ్రైవర్ నియంత్రించలేక కొండకు ఢీకొట్టినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దొరకని క్లూ..

(మొదటిపేజీ తరువాయి)

దొరకడం లేదు. మూడు రోజులుగా సాగిన దర్యాప్తులో ఏమీ దొరకలేదు. దీంతో జిల్లా ఎస్పీ దామోదర్ దీనిపై లోతుగా పరిశీలన చేస్తున్నారు. ఆయనకు కూడా ఈ కేసు పెద్ద సవాలుగా మారింది.

గురువారం సాయంత్రం మళ్లీ సంఘటనాస్థలానికి వచ్చారు. మళ్లీ పరిశీలన చేశారు. అంటే ఇప్పటివరకూ అనుకున్న వ్యూహంలో ఎటువంటి ఆధారాలు లభించనందున మళ్లీ కొత్త కోణంలో విచారణ ప్రారంభించారు. హత్య జరిగిన క్షణం నుంచే పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పలు చోట్లకు బృందాలు వెళ్లి విచారణ చేపట్టాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో వీరయ్యతో వ్యాపార, రాజకీయ విభేదాలున్న రంగాల నుంచి అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి నుంచి ఏమీ సమాచారం లభించలేదు. వీరయ్యతో రాజకీయంగానూ, వ్యాపార పరంగానూ విభేదాలున్న నాగులుప్పలపాడు మండలానికి చెందిన రైస్ వ్యాపారిని అదుపులోకి తీసుకున్నారు. అతనిపై పోలీసు మార్క్ విచారణ చేపట్టారు. బుధవారం రాత్రి ఇతనిపై విచారణలో అన్ని ప్రయోగాలు చేశారు. ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠీ, ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఇతన్నుంచి ఎటువంటి క్లూ దొరకలేదు. కేసులో దర్యాప్తు చేస్తున్న అధికారులతోనూ సమీక్ష నిర్వహించారు. ఏ ఆనవాళ్లూ లేవనే తేల్చారు. రేషన్ దందాకు సహకరించే నేరస్తులుగా ముద్ర ఉన్న పొన్నూరు నుంచి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించినా ఏమీ దొరకలేదని సమాచారం. అంటే రేషన్, మద్యం దందాల నుంచి హత్యకు దారితీసే వివాదాలు లేవని భావిస్తున్నారు. ఇప్పటివరకూ సాగిన దర్యాప్తులో ఏమీ దొరకనందున మళ్లీ కొత్త కోణంలోనే ఆలోచించాల్సి వచ్చిందని సమాచారం. ఇక వీరయ్య ఫోన్ సంభాషణల్లోనూ ఆధారాల్లేవంటున్నారు. కాల్ డేటా తీస్తున్నారు. నెల రోజుల సంభాషణల్లో ఏమీ దొరకలేదు. వివాదాస్పద విషయాలు చర్చ సాగినట్లు కనిపించలేదు. రేషన్, మద్యం వ్యవహారాల్లో హత్యకు దారితీసే పరిస్థితి లేనందున కొత్త కోణంలో దర్యాప్తు కీలకంగా మారింది.

ఇక మిగిలింది భూ వ్యవహారాలే..

రామాయపట్నం పోర్టు, బెంగుళూరు,విశాఖలో వీరయ్య కొనుగోళ్లు చేసిన భూములు ఉంటే వాటిపై దృష్టి పెట్టాలనే చర్చ సాగుతోంది. వాటిని బయటకు తీసి ఎక్కడైనా వివాదాలున్నాయా? అనే కోణంలో విచారణ ఇప్పుడు కీలకంగా మారింది. రామాయపట్నం పోర్టు ప్రాంతంలో కొనుగోలు చేసిన భూముల్లో వివాదం ఉన్నట్లు చర్చ సాగుతోంది. భూ వ్యవహారాలపైనా ప్రాథమికంగా చేసిన దర్యాప్తులోనూ ఎటువంటి క్లూ దొరకలేదు. లోతుగా పరిశీలన చేయాల్సి ఉందని భావిస్తున్నారు. ఏదేమైనా ఈ కేసులో నిందితులను గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. జిల్లా ఎస్పీ రాష్ట్రస్థాయి కీలక కేసుల్లో విచారణ అధికారిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా క్షణం తీరిక లేకుండా కేసును ఛేధించేందుకే సర్వశక్తులా దృష్టి సారించారు. అధికారులనూ పరుగులు తీయిస్తున్నారు. క్లూ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.



భార్గవిని అభినందిస్తున్న కలెక్టర్

విద్యార్థికి కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు

పదో తరగతి ఫలితాలల్లో ప్రభుత్వ పాఠశాలల్లో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన ఆలకూరపాడు హైస్కూల్ విద్యార్థిని పుట్టా వెంకట భార్గవిని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేకంగా అభినందించారు. జీవితంలో కష్టపడి చదివి గొప్ప స్థాయికి రావాలని ఆకాంక్షించారు. తాను కూడా మీలాగే కలెక్టర్‌ని అవుతానని భార్గవి కలెక్టర్‌తో తన కోరికను తెలియజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వరులు, ఉపాధ్యాయులను కలెక్టర్ తమీమ్ అన్సారియా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ.కిరణ్ కుమార్, ఒంగోలు ఉప విద్యాశాఖాధికారి ఎ.చంద్రమౌళీశ్వర్ రావు, టంగుటూరు మండల విద్యాశాఖాధికారి-2 తన్నీరు బాలాజీ, ఉపాధ్యాయులు దామచర్ల శ్రీధర్ బాబు, ముప్పరాజు సురేష్, పల్లిపాటి వెంకట్రావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామంలోని ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా కూలీలు పనులు చేస్తున్నారని రెండు, మూడు వారాలు డబ్బులు మాత్రమే పడ్డాయని కూలీలు చెబుతున్నారని అన్నారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం సమావేశమైన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బార్ అధ్యక్షుడుగా తిరిగి ఎంవి రమణ కిషోర్ ఎన్నిక కాగా, కార్యదర్శిగా ముల్లా ఖాదర వలిలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మాతంగి రాంబాబు, గాలిముట్టి పెద్దయ్య, మహిళా ప్రతినిధిగా పి.జ్ఞాన కుమారి, సహాయ కార్యదర్శిగా ఉప్పు శ్రీహర్ష చక్రవర్తి, కోశాధికారిగా షేక్ జిలాని, లైబ్రరీన్‌గా గాదె సుజాత, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా ముల్లా నాయబ్ రసూల్, నూతన బార్ మెంబర్‌గా డివి మహేష్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ సీనియర్ సభ్యులు శ్రీపతి శ్రీనివాసరావు, ఉడుముల లక్ష్మీరెడ్డి, బి.సురేష్ కుమార్, గుద్దేటి సుబ్బారావులు పాల్గొన్నారు.



రమణ కిషోర్



ఖాదర్ వలి



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

35 వాహనాలు సీజ్


ప్రజాశక్తి-కనిగిరి

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలో గురువారం రాత్రి మైనర్ రైడింగ్‌పై స్పెషల్ డ్రైవ్‌ను కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి సీఐ ఎస్.కె ఖాజావలి, హెచ్ఎంపాడు ఎస్ఐ మాధవరావులు నిర్వహించారు. కొద్ది సమయంలోనే 35 మైనర్ డ్రైవింగ్ వెహికల్స్ సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మోటార్ వెహికల్స్‌ను నడుపుతున్న మైనర్లకు మరియు వారి తల్లిదండ్రులకు కనిగిరి పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్‌లో సీజ్ చేసిన వాహనాల డేటాను పోలీస్ స్టేషన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇవే వెహికల్స్ మళ్లీ మైనర్లు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు.

నల్లబర్లీ పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బడుగుబలహీన వర్గాల కౌలు రైతులే అన్నారు. గతేడాది వచ్చిన ధరలను చూసి ఎక్కువ భాగం బలహీన వర్గాల పేదలు (రైతు కూలీలు) వ్యవసాయ రంగంలోకి వచ్చారన్నారు. కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి బంగారం తాకట్టు పెట్టి, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేస్తే, నేడు మార్కెటింగ్ సమయంలో అదే కంపెనీ ప్రతినిధులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారనే నెపాన్ని రైతులపైనే రుద్ది అతి తక్కువ ధరలకే బర్లీ పొగాకును కాజేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్పొరేట్ కంపెనీల కుట్రలను రైతులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే బర్లీ పొగాకు గిట్టుబాటు ధరలు వస్తాయని పేర్కొన్నారు. ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి, ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 30 వరకు జిల్లాలోని ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, జిల్లా మంత్రులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలని, ఆ తర్వాత బర్లీ పొగాకు సాగు చేస్తున్న రైతులను కలిసి, మే 5వ తేదీన చలో ముఖ్యమంత్రి కార్యక్రమానికి సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలిత కుమారి, ఉపాధ్యక్షులు పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు పంట చేతికి వచ్చి.. మార్కెటింగ్ చేసే సమయాలలో రైతుల పక్షాన కాకుండా, వ్యాపారుల పక్షాన నిలిచి రైతులను మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేయడంలో కొంతమంది రైతు నాయకులు అని చెప్పుకునే వారు కూడా ఉండటం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యాపారుల పక్షాన నిలుస్తుందో, రైతుల పక్షాన నిలిచి నల్ల బర్లీ పొగాకు గిట్టుబాటు ధర ఇప్పిస్తుందో తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ బర్లీ పొగాకు సాగు రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలలో విస్తారంగా సాగు చేస్తున్నారన్నారు. వర్జీనియా పొగాకుకు ధీటుగా బర్లీ సాగు అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు అందజేసే కార్యక్రమంలో బర్లీ పొగాకు రైతులను కలిసి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని ప్రకటించారు. సమావేశంలో రెడ్‌స్టార్ విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు, జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు కోడూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

నూతన బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఆర్టీసీ డిపోకు నూతనంగా మంజూరైన మూడు బస్సులను గురువారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ప్రయాణికులకు సమర్థవంతంగా సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధికి ఆర్టీసీ సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఆర్టీసీ డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ సయానా బేగం, టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్, టిడిపి నాయకులు తమ్మినేని సురేంద్ర, యారవ శ్రీను, చింతలపూడి తిరుపాలు, రాచర్ల వెంకటనారాయణ, ఈదర రవికుమార్, సిహెచ్ నాగార్జున యాదవ్, గౌడ్, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అంజుమన్ కమిటీ

అంజుమన్ కమిటీ అభినందన

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో సరస్వతీ మెమోరియల్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి షేక్ జహూరా (593) జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రహీం జానీ అన్నారు. అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో 10 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులు అమన్ అలీ ఖాన్, షేక్ షర్మిల, షేక్ ముస్కాన్, పటాన్ లియాకత్ ఖాన్, షేక్ షబీనాను అభినందించారు. ఒక్కొక్కరికి రూ.2వేల నగదు పారితోషికాన్ని అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అజ్మతుల్లా, న్యాయవాది జమ్మద్ భాష, అంజుమన్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ కరీం, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు బాజీవలి, అబ్దుల్ మజీద్, సత్తార్, ఖాసీం, షేక్ ఆదం, షంషీ ఆజం, షేక్ ఆసిఫ్, జానీ, షేక్ సలీం, మహమ్మద్ ఖాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న సిఐ సుబ్బారావు

రోటరీ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీరాల

రోటరీ సేవలు అభినందనీయమని ఒకటవ పట్టణ సిఐ సుబ్బారావు అన్నారు. రోటరీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన గురువారం ప్రారంభించారు. రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎన్ సింగయ్య మాట్లాడుతూ వేసవిలో ప్రయాణీకుల దాహం తీర్చుటకు రోటరీ క్లబ్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ 40 రోజులు చలివేంద్రం నిర్వహించుటంపై అధికారులు ప్రశంసిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, వంగర పూర్ణచంద్రరావు, మామిడాల శ్రీనివాసరావు, దోగుపర్తి వెంకట సురేష్, కృష్ణమూర్తి, జివై ప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న బుచ్చయ్యచౌదరి

ఉత్తమ విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి స్మారక కళాశాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందన సన్మాన సభ గురువారం నిర్వహించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సెక్రటరీ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ చేతుల మీదుగా సత్కరించారు. ఎంపీసీలో జి కీర్తి 963, బైపిసిలో ఎం హదస్సా 899, సిఇసిలో కె అనూహ్య 758 మార్కులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో ఎంసిపిలో వై ఉమాదేవి 430, ఆర్ట్స్ విభాగంలో టి శాంతి 411 మార్కులు సాధించింది. ఇంతటి ఫలితాలు సాధించడంలో కృషిచేసిన విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం తరఫున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఆఫీసు సూపరింటెండెంట్ పి అమరేష్‌రెడ్డి, ఎడి వి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉగ్రవాద చర్యలకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ



ర్యాలీలో శాసన సభ్యులు నరేంద్రవర్మ



రేపల్లె ర్యాలీలో మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి మణిలాల్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రశాంత వాతావరణంలో అశాంతి సృష్టించే శక్తులను అంతం చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలో కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుండి జాతీయ జెండాలు చేత పట్టిన కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అమాయక పర్యాటక జనంపై కాశ్మీర్‌లో జరిగిన మారణ హోమంకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాడులను ఆయన ఖండించారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఉగ్రవాద కార్యచరణను పెకిలించేలా సమాయత్త మవుతోందని పేర్కొన్నారు.

రేపల్లె : జమ్ముకాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన పర్యాటకులకు సమగ్రమైన దర్యాప్తు చేసి ఉగ్రవాదాని రూపుమాపాలని సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని యావత్ మానవసమాజం ఖండించాలని అన్నారు. కేంద్రం పూర్తిస్థాయి దర్యాప్తుచేయాలని అన్నారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న తీవ్రవాదుల దుశ్చర్య ఖండించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపాన్ని తెలియజేవారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. పర్యాటకులతో రద్దీగా వుండే ప్రాంతాల్లో సరైన భద్రత, దాడికి సంబంధించిన పలు కోణాల్లో తక్షణమే సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్నిదేనని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు, పట్టణ నివాస ప్రాంతాల సంఘం, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు కెవి లక్ష్మణరావు, డి అగస్టిన్, వి ధనమ్మ, కె నాంచారమ్మ, కె వీరాంజనేయులు, దుర్గాదేవి, ఎస్‌కె ఫర్జానా పాల్గొన్నారు.

శేషశాస్త్రి స్మారక సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, ఉద్యమకారులు కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి 75వ వర్ధంతి సందర్భంగా మే 12న పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్లో జరిగే స్మారక సభ జయప్రదం చేయాలని శేషశాస్త్రి స్మారక కమిటీ కన్వీనర్ కారుమంచి విజయ్ కుమార్ కోరారు. పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో స్మారక కమిటీ సమావేశంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఉప్పొంగిన యువజన, విద్యార్థి ఉద్యమాలు శేషశాస్త్రిని ప్రేరేపించాయని అన్నారు. ఆ పోరాటాల్లో బ్రిటిష్ ప్రభుత్వం 18 నెలలు అతి దారుణ స్థితిలో ఆలీపూర్ సెంట్రల్ జైల్లో కామ్రేడ్ శేషశాస్త్రిని బంధించారని గుర్తు చేశారు. 1942లో నరసరావుపేట



మాట్లాడుతున్న విజయ్ కుమార్

ప్రజా పోరాటంలో ఆరు నెలలు జైలు శిక్షలో పోలీసుల హింసకు గురయ్యారని అన్నారు. కామ్రేడ్ శాస్త్రి కమ్యూనిస్టు పార్టీలో చేరి రైతు, కూలీ, యువజన, విద్యార్థి ఉద్యమాలకు ప్రాణం పోశాడని అన్నారు. 1948లో కమ్యూనిస్టు పార్టీ బాపట్ల ఆర్గనైజరుగా సుదీర్ఘ కాలం పనిచేశారని అన్నారు. కార్మికులు, కర్షకులను సంఘటితం చేసి తరతరాల బానిసత్వంలో సతమతమయ్యే వాళ్ళకు చైతన్యం కలిగించారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ తాలూకా కార్యదర్శిగా దళితులు, గిరిజనులు, బుంగపోత కార్మికులు, పాకీపనివారి అభ్యున్నతికి, సామాజిక హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. ఆ రోజుల్లో మునిసిపల్ కార్మికుల సంఘాన్ని రాష్ట్రంలోనే తొలిసారిగా బాపట్లలో ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ప్రజాసంఘాలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, బీఎస్పీ అధ్యక్షులు రాజారావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు మేకల ప్రసాద్, సిఐటియు నాయకులు శరత్ పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ సవరణతో తీరని నష్టం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సివిల్ సర్వీస్ సవరణ చట్టంతో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల, ప్రభుత్వ పెన్షన్ దారులకు తీరని నష్టం జరుగుతుందని కరి కమలేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీస్ సెక్షన్ రూల్స్ 1972 సవరణ చేస్తూ ఆర్థిక బిల్లులతో కలిపి దొంగచాటుగా ఆమోదించారని అన్నారు. దీనిపై గజిట్ పబ్లికేషన్ చేశారని అన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో పేరివిజన్ జరిగినప్పుడు సర్వీస్ వున్న వారికి మాత్రమే పేరివిజన్ జరుగుతుందని, విశ్రాంత ఉద్యోగులకు జరగదని అన్నారు. అందువలన పెన్షనరులు మానసిక క్షోభకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఇలాంటి వివక్షత వుండకూడదని, అందరికి పేరివిజన్ అమలు కావాలని తీర్పు నిచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత సవరణ చట్టం ఆ తీర్పుకు వ్యతిరేకంగా ఉందని, తక్షణం ఆ చట్టం నిలిపివేయాలని డిమాండు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేరివిజన్ చేసేటప్పుడు ప్రభుత్వ



మాట్లాడుతున్న అధ్యక్షులు కరి కమలేశ్వరరావు

ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు అమలు పరచేవారని, ఈ చట్టంవలన ఆ వ్యసులుబాటు ఉండదని అన్నారు. ఇది పెన్షనర్లకు తీవ్ర ఆందోళన కలిగించే అంశం అన్నారు. సమావేశంలో సీనియర్ సభ్యులు పివి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి తగిరశ వీరాంజనేయులు, కార్యవర్గ సభ్యులు పోతిన సుబ్బారావు, కాకి జర్మియా జయరాజ్, అమ్మనమంచి శ్రీనివాసరావు, జాగర్లమూడి ప్రభాకరరావు, చిడిపుడి నాగేశ్వరరెడ్డి, కొమ్మాలపాటి రాధారాణి, ఆవుల హనుమంతరావు, చందలూరి చెంచు పున్నయ్య, యువి గోపాలరావు, వై సుభాకర్ పాల్గొన్నారు.



భావన్నారాయణ ఆలయాన్ని పరిశీలిస్తున్న ఇంటాక్ బృందం

వారసత్వ బైలాస్‌కు శ్రీకారం

ప్రజాశక్తి - బాపట్ల

భావనారాయణ స్వామి దేవాలయ కట్టడాలు వేల ఏళ్ల పరిరక్షణకు అవసరమైన దేవాలయ వారసత్వ బైలాస్ రూపొందిస్తున్నామని ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాక్) జాతీయ వారసత్వ డైరెక్టర్ ఎ విజయ చెప్పారు. ఢిల్లీ నుండి వచ్చిన ఇంటాక్ బృందం గురువారం దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ ఇటువంటి చారిత్రకమైన దేవాలయాల అద్భుత వారసత్వాన్ని కొనసాగించేందుకు ఆర్కిలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాతో కలిసి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. దేవాలయం చుట్టూ 100 మీటర్ల పరిధిలోని పలు వారసత్వ కట్టడాలను సందర్శించారు. ఇందులో భాగంగా శ్రీపాద, నోరి, కంభంపాటి, దేశరాజు కుటుంబీకుల భవనాలను పరిశీలించారు. దేవాలయంతో పాటు, వాటన్నిటినీ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ఆమెతోపాటు ఆర్కిటెక్ కన్జర్వేషనెస్ట్ దీప్తి శర్మ, ఇంటాక్ రాష్ట్ర కన్వీనర్ ఎస్‌విఎస్ లక్ష్మీనారాయణ, ఆర్కిలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధి డి ఫణీంద్ర, ఇంటాక్ జిల్లా కన్వీనర్ పిసి సాయిబాబు, ఫోరం సభ్యులు జి వెంకటేశ్వర్లు, ఎం నరసింహారావు, దేవాలయ వంశపారంపర్య ధర్మకర్త దేశిరాజు రమణబాబు, శ్రీరామచంద్రమూర్తి, ఉమాదేవి, రాజేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నరేంద్రవర్మ అభినందన

ప్రజాశక్తి - బాపట్ల

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అభినందించారు. తన స్వగృహంలో గురువారం జరిగిన కార్యక్రమంలో శ్రీ ప్రణస్య (596), భువన కీర్తి (595), తనుజ (594)లను ఆయన అభినందించారు. అత్యధిక మార్కుల సాధనకు విద్యార్థుల కృషితో పాటు తల్లి, దండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వీరి విజయానికి పునాదులని ప్రశంశించారు. పాఠశాల



విద్యార్థులను అభినందిస్తున్న నరేంద్రవర్మ

తెనాలి జోన్ కోఆర్డినేటర్ గోపిచంద్, డీన్ రవికుమార్, సి బ్యాచ్ ఇన్చార్జి అజయ్ కుమార్ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సుందరయ్య స్ఫూర్తితో చలివేంద్రం ప్రారంభం అభినందనీయం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

భారత కమ్యూనిస్టు ఉద్యమ పితామహుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రమేష్ అన్నారు. మండలంలోని పెదారికట్ల గ్రామానికి చెందిన పేద కుటుంబంలో పుట్టిన చిన్నబోయిన వెంకటేశ్వర్లు సుందరయ్య స్ఫూర్తితో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకటేశ్వర్లు మొదటి నుంచి కమ్యూనిస్టు భావజాలానికి కట్టుబడి పేదల ప్రజల కోసం జరుగుతున్న ఉద్యమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. పేద కుటుంబంలో పుట్టిన వారు కూడా సినిమా తీయాలనే లక్ష్యంతో వెంకటేశ్వర్లు కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో విజయం సాధిస్తున్నారని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఈ ప్రాంతంలో ఎవరూ చేయలేని సాహసంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం మరింత అభినందనీయమన్నారు. మంచినీళ్లకు బదులుగా వాహన చోదకులకు వేసవి తీవ్రతను అధిగమించేందుకు ప్రతిరోజూ మజ్జిగ అందించేందుకు సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వారంలో ఆరు రోజులు పాదచారులకు, వాహన చోదకులకు మంచినీళ్లు అందించడంతో పాటు ప్రతి ఆదివారం చలివేంద్రం ద్వారా ప్రత్యేకంగా మజ్జిగ అందిస్తామన్నారు. దాతలు సహకరిస్తే ప్రతిరోజూ మజ్జిగ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ పి బాల నరసయ్య, పి రామకోటేశ్వరరావు, శ్రీను, ఎన్ వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'డైవర్షన్ పాలిటిక్స్'తో ప్రజాసమస్యలు పక్కదారి

వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి రవిబాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



మాట్లాడుతున్న రవిబాబు

రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయలేక వైసిపి నేతలపై అక్రమ కేసులు మోపి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'డైవర్షన్ పాలిటిక్స్' నడుపుతున్నారని వైసిపి ఒంగోలు నియోజక వర్గ సమన్వయ కర్త చుండూరు రవిబాబు విమర్శించారు. గురువారం నాడు వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను పక్కకు పెట్టి మద్యం కుంభకోణం పేరుతో రాజు కసిరెడ్డి, వాసుదేవరెడ్డిలను బెదిరించి, బలవంతంగా సంతకాలు చేయించుకోవడం.. ఆ కేసుల్లో తమ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని ఇరికించాలని ఆలోచిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. నాడు ఎన్ టి రామారావు సారా వ్యతిరేక ఉద్యమం చేసి సారా వద్దని పత్రికల్లో ప్రచారం చేస్తే, చంద్రబాబు మద్యం అవసరమని పరోక్షంగా కొన్ని పత్రికల్లో కథనాలు రాయించడం నిజం కాదా.? అని ప్రశ్నించారు. నేడు మద్యం కోసం విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చి.. ఎమ్మెల్యేలందరికీ వాటాలు ఇచ్చి.. రాష్ట్రంలో ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. మద్యంపై వచ్చిన ఆదాయంతోనే కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని విమర్శించారు. మద్యం దుకాణాలకు అనుబంధంగా ఉన్న 43 వేల బెల్టు షాపులను, 4380 పర్మిట్ రూంలను రద్దు చేసిందన్నారు. మద్యం ధరలను పెంచడం ద్వారా నిషేధం అమలుకు ఒక అడుగు వేసినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో వైసిపి నాయకులు దుంపా చెంచిరెడ్డి, పాలడుగు రాజీవ్, దేవా, వేముల శ్రీకాంత్, పులుసు సురేష్, సయ్యద్ ఖాదర్, తన్నీరు సాయి కృష్ణ, షేక్ ముజీబ్ పాల్గొన్నారు.

కుక్కల కు.ని. ఆపరేషన్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఎంఎ హరికృష్ణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

ఆర్‌డిఎంఎ హరికృష్ణ ఒంగోలు పర్యటనలో భాగంగా నగరంలోని కొత్త మామిడిపాలెంలో ఒంగోలు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కేంద్రాన్ని కమిషనర్‌తో కలిసి గురువారం పరిశీలించారు. కు.ని.ఆపరేషన్ల కోసం ఏర్పాటు చేసిన షెల్టర్, ఆపరేషన్ థియేటర్‌ని పరిశీలించారు. కమిషనర్ మాటాడుతూ ప్రకాశం జిల్లాలో మిగిలిన యుఎల్‌బి నుంచి కూడా వీధి కుక్కల ఆపరేషన్ కోసం ఇక్కడికి తీసుకొస్తున్నారని ఆర్‌డిఎంఎకి చెప్పారు. వీటి కోసం ఇంకొన్ని బోన్లు షెల్టర్‌లో ఏర్పాటు చేసుకోవాలని ఆర్‌డిఎంఎ కమిషనర్‌కు సూచించారు. ప్రస్తుతం రోజుకు 20 నుంచి 25 కుక్కలకు ఆపరేషన్లు చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. కుక్కలను పట్టుకోవటం కోసం ఉపయోగిస్తున్న వలలను ఆర్‌డిఎంఎ పరిశీలించారు. వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సెంటర్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆవరణలో గల వర్మీ కంపోస్ట్ కేంద్రాన్ని పరిశీలించారు. దానిని వెంటనే తిరిగి వాడుకలో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆవరణ ప్రాంగణంలోనే తడి చెత్తను కంపోస్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ పార్కును సందర్శించి, పార్కు లోపల ఏర్పాటుచేసిన గ్రీనరీ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి గ్రీనరీ పార్కులను నగరంలో కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య, ఎంహెచ్ఒ వైష్ణవి, శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య, ఇన్‌చార్జి సూపర్‌వైజర్ బాజ్జీ, కుక్కల ఆపరేషన్ డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీలో పాల్గొన్న నాయకులు

కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ ఒంగోలు ఎలక్ట్రానిక్ డెవలప్మెంట్ అసోసియేషన్ మరియు ఒంగోలు ఎలక్ట్రానిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఇటువంటి దాడులు మరలా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఒంగోలు ఎలక్ట్రానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు, కార్యదర్శి కోనంకి చిరంజీవి, జయరాజ్, పివి శేషయ్య, ఎబిసి శ్రీనివాసరావు, తెల్లమేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జనసేన పార్టీ నేతల మౌన దీక్ష

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



మౌన దీక్ష చేస్తున్న జనసేన నేతలు

జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం మౌన దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ రవిశంకర్ గ్రూప్ అధినేత, జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్ హాజరయ్యారు, కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష పాల్గొన్నారు.

'ఇపిఎఫ్ హయ్యర్ పెన్షన్' అమలయ్యేనా.?

- కనీస పెన్షన్ నోచుకోని ఉద్యోగులు.....
- హయ్యర్ పెన్షన్ ఆప్షన్ తిరస్కరణ తగదు
- కనీస పెన్షన్ రూ.9 వేల సాధనకు నేడు ఇపిఎఫ్ రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కొన్ని ప్రభుత్వ అనుబంధ, ప్రైవేట్ రంగంలో సుదీర్ఘకాలం పర్మినెంట్ ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు నిర్దేశించిన 'ఇపిఎఫ్ హయ్యర్ పెన్షన్' అమలుపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం చూపుతోంది. ఇపిఎఫ్ ఖాతాదారులు ఉద్యోగ విరమణ అనంతరం వారి సర్వీస్ ప్రకారం 'ఈపీఎఫ్ హయ్యర్ పెన్షన్' అమలు చేయాలి. అటువంటి అర్హత ఉన్నప్పటికీ కేంద్రం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. వివిధ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, సంస్థలు ఇపిఎఫ్ ఖాతాలకు జమ చేసిన మూలధనంలోని(కార్పస్ ఫండ్) వాటా ప్రకారం పెన్షన్‌గా ఉద్యోగులకు తిరిగి చెల్లించడంలో కేంద్రం దాటవేత ధోరణితో వ్యవహరిస్తోంది. ఈ కారణంగా వివిధ రంగాల పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ సంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిని పనిచేసిన ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ విరమణ పొందిన అనంతరం చాలీచాలని పెన్షన్‌తో దయనీయమైన జీవితాలను గడుపుతున్నారు.

2022 నవంబర్‌లో సుప్రీం కోర్టు తీర్పు..

ఉద్యోగులు హయ్యర్ పెన్షన్ అమలుపై సుప్రీంను ఆశ్రయించారు. పెన్షనర్ల విజ్ఞప్తి మేరకు అర్హులైన వారందరికీ 'హయ్యర్ పెన్షన్' అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద ఖాతాదారులు మరోసారి కోర్టును ఆశ్రయించారు. స్పందించిన సుప్రీంకోర్టు 2022 నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీనితో పెన్షనర్లను 'హయ్యర్ పెన్షన్'కు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.



7.5 లక్షల దరఖాస్తులు తిరస్కరణ..

కేంద్రం సూచనలకనుగుణంగా దేశవ్యాప్తంగా 17.5 లక్షల మంది 'హయ్యర్ పెన్షన్' కోసం దరఖాస్తు చేసుకోగా కేవలం 22 వేల మందికి మాత్రమే పెన్షన్ అమలు చేస్తుంది. కాగా వివిధ కారణాలు చూపి 7.5 లక్షలు దరఖాస్తులు తిరస్కరించారు. వీటిలో ఆర్‌టిసికి చెందినవారు 3 వేల మంది ఉన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా సుమారు 9 కోట్ల మంది ఈ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవలసి ఉంది.

కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే..

జి.శేషయ్య, అధ్యక్షులు, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

దేశవ్యాప్తంగా సుమారు 196 రంగాలకు చెందిన సంస్థలలో, ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉద్యోగ విరమణ చేసిన 80 లక్షల మంది పెన్షనర్ల నుండి 12 శాతం పెన్షన్ ఖాతా (కార్పస్ ఫండ్) జమ చేశారు. 2025 నాటికి ఈపీఎఫ్ సొమ్ము సుమారు రూ.9 లక్షల కోట్లు నిల్వ ఉంది. ప్రతి ఏటా రూ.64 వేల కోట్లు ఇపిఎఫ్ ఖాతాలకు జమవుతుంది. వీటిపై ప్రతి ఏటా రూ.54 వేల కోట్ల వడ్డీ వస్తుంది. అయితే కేంద్రం పెన్షనర్లకు రూ.14,866 కోట్లు మాత్రమే పెన్షన్‌గా అందిస్తుంది. ఈ వడ్డీ సొమ్ము నుంచియినా 'హయ్యర్ పెన్షన్' చెల్లించే వీలుంది. అయితే ప్రభుత్వం అటువంటి చర్యలకు పూనుకోవడం లేదు. ప్రభుత్వ వద్ద నిల్వ ఉన్న పెన్షనర్ల సొమ్మును (కార్పస్ ఫండ్) అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు కేటాయించడానికి ప్రభుత్వం యోచిస్తోంది.

25న ధర్నా..

హయ్యర్ పెన్షన్ సాధన కోసం ఈ నెల 25న గుంటూరు ఇపిఎఫ్ రీజనల్ కార్యాలయం వద్ద పెన్షనర్లు ధర్నా చేపట్టనున్నారు. ఏపీఎస్ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్,, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘాలు విజ్ఞప్తి చేశాయి.

దామాషా పద్ధతి రద్దు చేయాలి..

సిహెచ్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

చట్టవిరుద్ధంగా అమలు చేస్తున్న 'హయ్యర్ పెన్షన్లో దామాషా పద్ధతులు' రద్దు చేసి, చట్ట ప్రకారం అర్హులైన వారందరికీ అమలు చేయాలి. డిమాండ్ నోటీసులు అందుకున్న వారికి మరొకసారి అవకాశం కల్పించాలి. హయ్యర్ పెన్షన్ చెల్లింపులో జాప్యం నిలువరించాలి. 2022 నవంబర్ సుప్రీం కోర్టు తీర్పు కనుగుణంగా అర్హులైన వారందరికీ పెన్షన్ అమలు చేయాలి.

ధర్నాను జయప్రదం చేయాలి..

బి.వి.రావు, కోశాధికారి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

హయ్యర్ పెన్షన్ సాధన కొరకు 'ఆంధ్రప్రదేశ్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్' రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈ నెల 25 న గుంటూరు ఈపిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈపిఎఫ్ పెన్షనర్లు అందరూ 25న ఉదయం 9 గంటలకు ఈపిఎఫ్ కార్యాలయం వద్దకు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

మోదేపల్లిలో ఇంటింటి ఆరోగ్య సర్వే

ప్రజాశక్తి - అద్దంకి

మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఎన్ శ్రీహర్ష ఆధ్వర్యంలో మండలంలోని కలవకూరు విలేజ్ హెల్త్ సెంటర్ నందు ఎన్‌సిడిసిడి సర్వేలో భాగంగా అనుమానస్పద బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులను గురించి పీహెచ్సీ వైద్య బృందం గురువారం పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో క్లస్టర్ వారీగా ప్రతి కుటుంబం నందు సర్వే నిర్వహించి గతంలో ఉన్న అసంక్రమిత వ్యాధులకు గురైన వారు కాకుండా నూతనంగా నమోదు కావాల్సి మరిన్ని గుర్తించి యాప్ నందు నమోదు చేసి కచ్చితంగా ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపు వైద్యాధికారి వద్దకు పరీక్షలు జరపాలని అన్నారు. వ్యాధి ఉంటే పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గుర్తించబడిన వారికి అవసరమైన జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు బాలరాజు, ఎంపీహెచ్ఈఓ నాగేశ్వరరావు, ఎంసిహెచ్ పి అశోక్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న డిఎస్పి మహ్మద్ మోయిన్

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

వేసవిలో దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డి ఎస్పీ మహమ్మద్ మొయిన్ అన్నారు. ఒకటవ పట్టణ సీఐ సూరేపల్లి సుబ్బారావు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనులపై వచ్చే ప్రజలకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల అవసరాన్ని గుర్తించి వన్ టౌన్ పోలీసులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఎండ సమయంలో వివిధ సమస్యలపై స్టేషన్‌కు వచ్చే ప్రజలు మొదట నీటికోసం వెతుకుతారని అన్నారు. అలాంటి వారికి చలివేంద్రం ఎంతో ఉపయోగమని అన్నారు. ఎండ తీవ్రత తగ్గేవరకు చలివేంద్రం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, ఎస్ఐ రాజ్యలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.



ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎపిడి సిహెచ్ సువార్త

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎపిడి సిహెచ్ సువార్త గురువారం పరిశీలించారు. పంచాయతీలో ఫారం పాండు పనుల మస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు దశల వారీగా వేతన దారులు చక్కగా చేస్తున్నారని అన్నారు. జాబ్ కార్డు ఉన్నవారికి ప్రభుత్వం కల్పిస్తుందని, రోజుకు రూ.307 వేతనం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎపిఓ లక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాల్లో మెరుగైన సేవలు అందించేందుకు కృషి



అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం



యద్దనపూడిలో గాంధీకి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పర్చూరు

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ, సచివాలయం సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఓ వి ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీజీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రజల మన్ననలు పొందాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. ప్రతినెలా పంపిణీ చేసే పెన్షన్లు ఎలాంటి ఫిర్యాదులు లేకుండా లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు. సిబ్బందిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పంచాయతీలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లా అంజమ్మ, ఎంఈఓ వెంకట్రామయ్య, ఎపిఓ రమేష్, సీనియర్ అసిస్టెంట్ పి నారాయణరావు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం గురువారం నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఎంపిడిఓ లక్ష్మినారాయణ మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గాంధీ ఆనాడే చెప్పారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడిందని సర్పంచి ధారా రవికిరణ్మయి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవ సభ గురువారం నిర్వహించారు. భారత రాజ్యాంగంలో 73వ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన పంచాయతీ రాజ్ వ్యవస్థ స్థాపించిన రోజు సందర్భంగా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపు కుంటున్నట్లు తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ కోట శ్రీనివాసరావు, చెన్నయ్య పాల్గొన్నారు.

చెరుకుపల్లి : గ్రామాల ఆర్థిక బలోపేతానికి, అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలుగుదేశం సీనియర్ నాయకులు, కూచిపూడి కెనాల్ నీటి సంఘాల అధ్యక్షులు ఎంఆర్‌కె మూర్తి అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇన్చార్జి డిఎల్పిఓ కెజిఎ శ్రీనివాసన్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి వివరించారు. అనంతరం పంచాయితీ కార్మికులు, సిబ్బందికి ఎంఆర్‌కె మూర్తి తన సొంత నిధులతో దుస్తులు బహుకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరకొండ వాణి, పంచాయతీ కార్యదర్శి ఈవూరు విజయబాబు, ఎంపిటిసి నాగుల నరసింహారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భట్టిప్రోలు సర్పంచ్ ధారా రవికిరణ్మయి



చెరుకుపల్లిలో కార్మికులను సన్మానం చేస్తున్న నాయకులు

పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలి

ప్రజాశక్తి - రేపల్లె

రెండున్నరేళ్ల నిండిన ప్రతి బిడ్డను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చి ఐదేళ్లు నిండే వరకు ఉంచడం వల్ల క్రమశిక్షణ, ఆట పాటల తోపాటు విద్య అలబడుతుందని జిల్లా అధికారిణి దొనకాడ రాధా మాధవి, సిడిపిఓ సుచిత్ర తెలిపారు. గురువారం రేపల్లె ప్రాజెక్ట్ అంగన్‌వాడి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయడం వల్ల కడుపులో బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. పిల్లలు, గర్భిణీ, బాలింతలకు శుభ్రత గూర్చి వివరించాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పుట్టినప్పటి నుండి ఐదేళ్లలోపు 85శాతం బ్రెయిన్ డెవలప్మెంట్ జరుగుతుందని తెలిపారు. ఈ వయసులో సమగ్ర అభివృద్ధి పిల్లలకు జరగాలని, పిల్లలు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, మేధా పరంగా సృజనాత్మకత అభివృద్ధి జరిగితే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రతి నెల పిల్లలు పెరుగుదల పర్యవేక్షణ తమ అనుబంధ పోషకాహారం, సేవలు, ఆహార ఆరోగ్య సలహాలు, సాంప్రదాయ ప్రమాణాలు అందిస్తారని తెలిపారు. మే 2 నుండి జూన్ 10 వరకు కిశోరి బాలికలు నిర్వహించాల్సిన కార్యక్రమాలు చర్చించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సురేంద్ర, ప్రాజెక్ట్ అధికారిణి సుచిత్ర, సూపర్వైజర్లు సునీత, నాంచారమ్మ, రజని, శివ జ్యోతి, మంజుల, వెంకటరత్నం, నాగలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసిడిఎస్ జిల్లా అధికారి దొనకొండ రాధ

కెజిబివి నూతన భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ముండ్లమూరు

స్థానిక కెజిబివి బాలికల కళాశాల నూతన భవన నిర్మాణానికి టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెజిబివి బాలికల కళాశాల్లో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం రూ.1.68కోట్ల నిధులతో 6 తరగతి గదులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ నిధులతో తరగతి గదులను త్వరగా పూర్తిచేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. కళాశాలకు కావలసిన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని అన్నారు. బాలికలకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్‌ను అభినందించారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు తరగతి గదులను అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో మార్పులు చేసి పేదలకు ఆధునిక విద్య అందుబాటులోకి తీసుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఈ పివి రమణ, ఎఇ కె కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఆవుల సునీత, కాంట్రాక్టర్ కె చందు, కడియాల రమేష్, దర్శి చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎఎంసి చైర్మన్ దారం సుబ్బారావు, సర్పంచ్ వద్దిపోగు ఆదిలక్ష్మి గురవయ్య, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, టిడిపి మండల అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసిలు కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, మాజీ ఎంపిటీసీ సుంకర రాఘవరెడ్డి, మాజీ సర్పంచులు నిడమానూరి శ్రీను, ఇందూరి పిచ్చిరెడ్డి, వేముల శ్రీను, జిల్లెల్లమోడీ చౌదరి, డిసి అధ్యక్షులు కంచుమాటి శ్రీను, నాగమల్లి రమణ, బేతపూడి రామారావు, గంగినేని శేషగిరిరావు, బి వెంకటరావు, ఎం వీరనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు కె వెంకటరావు, జి రంగనాయకులు, దేవినేని కోటేశ్వరరావు, సర్పంచ్ గజ్జల సుబ్బారెడ్డి, కూరపాటి నారాయణస్వామి, చిమ్మిరి ప్రసాదు, జనసేన అధ్యక్షుడు రామారావు పాల్గొన్నారు.



క్రీడా సామాగ్రి అందిస్తున్న రాధాకృష్ణమూర్తి, శ్యాం ప్రసాద్

లైబ్రరీకి క్రీడా సామగ్రి బహూకరణ

ప్రజాశక్తి - చీరాల

వేసవి సెలవులు కావటంతో విద్యార్థులు అందరూ గ్రంథాలయంలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరంలో వివిధ పోటీల్లో పాల్గొని నైపుణ్యాన్ని చాటుతారని గ్రంథ పాలకురాలు డి ధనమ్మ అన్నారు. స్థానిక ముంతావారి సెంటర్లోని శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్న సందర్భంగా పాల్గొనే చిన్నారులకు ఉపయోగించేందుకు వివిధ రకాల ఆట వస్తువులను దాతలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పల్లపోతు బాల సుబ్రమణ్యం జ్ఞాపకార్థం ఆయన కుమారులు రాధాకృష్ణ మూర్తి, శ్యాం ప్రసాద్ రూ.5వేల విలువైన క్రీడా సామాగ్రి బహుకరించటం పట్ల ఆమె అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ధాతల కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.



విరాళాన్ని అందిస్తున్న ఊటుకూరు రామకోటేశ్వరరావు

రాతిముఖ మండపానికి విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

ప్రసిద్ధిగాంచిన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మిస్తున్న రాతి ముఖ మండప నిర్మాణానికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఊటుకూరు రామకోటేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థానం సహాయ కమిషనర్, కార్య నిర్వాహణ అధికారి మదమంచి తిమ్మనాయుడుకు రూ.1,11,116 విలువైన చెక్కు గురువారం దేవస్థానం వద్ద అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దళితులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 25 ఏప్రిల్ 2025

సదరం సర్టిఫికెట్‌పై అభ్యంతరం

ప్రజాశక్తి - వేటపాలెం

రామన్నపేట పంచాయితీ రావుపేటకు చెందిన పింజల శ్రీనివాసరావు అనే ఉపాధ్యాయుడుకు లేనిపోని ఆరోగ్య సమస్యలు ఉన్నట్లుగా సదరం మెడికల్ సర్టిఫికెట్ పొందాడు. ఆ సర్టిఫికెట్‌పై గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించాడు. దివ్యాంగుల కోటాలో అన్ని రకాల రిజర్వేషన్లు పొందుతున్నాడని తోటి ఉపాధ్యాయులు విమర్శలు చేస్తున్నారు. ఈవిషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఆ ఉపాధ్యాయుడిపై సమగ్ర విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. 90శాతం వైకల్యం ఉంటే ద్విచక్ర వాహనం ఎలా నడుపుతున్నాడు, వాకింగ్ ఎలా చేస్తున్నాడంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారులు జోక్యం చేసుకుని నకిలీ దివ్యాంగ సర్టిఫికెట్ రద్దు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలకు కోరుతున్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న ఎంపిడిఒ నేతాజీ

పి4 సర్వే అమలుపై సమీక్ష

ప్రజాశక్తి-కారంచేడు

మండలంలో ఇటీవల నిర్వహించిన పి4 సర్వేలో ఎంపికైన 1991 బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకి తెచ్చేలా అవగాహన కల్పించాలని ఎంపిడిఒ నేతాజీ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పి4 అమలు తీరుపై పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గుర్తించిన నిరుపేదలకు జీవనోపాధి కల్పించడం, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రణాళికతో అవగాహన కల్పించడం ముఖ్యమని చెప్పారు. సమావేశంలో తహశీల్దారు నాగరాజు, ఎపిఎం మోహనరావు, కార్యదర్శులు, విఆర్ఒలు పాల్గొన్నారు.



ఉయ్యాల ప్రారంభిస్తున్న సిడిపిఒ, వైద్య సిబ్బంది

మిషన్ వాత్సల్య పథకం ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

మిషన్ వాత్సల్య పథకాన్ని స్థానిక సిహెచ్‌సిలో ప్రారంభించినట్లు సిడిపిఒ జి సుభద్ర పేర్కొన్నారు. అభాగ్యులైన పిల్లల కోసం ఉయ్యాల ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం అభాగ్యులైన శిశువులకు అమ్మఒడి లాంటిదని తెలిపారు. వద్దనుకున్న బిడ్డలను రోడ్డు పక్కన, చెత్త బుట్టల్లో పడవేయకుండా మిషన్ వాత్సల్య పథకంలో ప్రారంభించిన ఉయ్యాలలో వేయాలని తెలిపారు. రోడ్డు పక్కన చెత్తబుట్టల్లో పడవేసిన బిడ్డలను ఎవరైనా గుర్తిస్తే వెంటనే హెల్ప్ లైన్ సెంటర్‌కు తెలియపర్చాలని కోరారు. అలాంటి పిల్లల ఆలనా పాలనా చూడడంతో పాటు అభాగ్యులైన బిడ్డలకు చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ సత్యదీప్తి, డాక్టర్ జె సౌమ్య, సూపర్వైజర్ పాల్గొన్నారు.

మృతులకు జనసేన సంతాప దీక్ష

ప్రజాశక్తి - రేపల్లె

జమ్మూకాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంఘీభావంగా జనసేన అధ్వర్యంలో స్థానిక తాలూకా సెంటర్లో సంతాప దీక్ష గురువారం నిర్వహించారు. దీక్షలో జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ మాట్లాడుతూ భారతదేశ గౌరవ, మర్యాదలకు భంగం కలిగించేలా, అతి దుర్మార్గంగా తీవ్రవాదులు దాడులు చేయడాన్ని ఖండించారు. దీక్షలో కూనపరెడ్డి జగదీష్, దేవగిరి శంకర్, గరికపాటి గిరిధర్, మెండు సుబ్బారావు, మలిశెట్టి సాయి, కాజా నాగేశ్వరరావు, వడ్డి వెంకటేశ్వరరావు, ముత్తిరెడ్డి జయరామయ్య, దేవరపల్లి గురుబ్రహ్మ, పరిశా రాజు, ఈపూరి సురేష్, లోయ వెంకట శ్రీను, చింతయ్య, మొగదాసు శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైసిపి అసమర్థ పాలనలో రాష్ట్రం విధ్వంసం

- సులభ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మార్టూరు పంచాయతీలో సమస్యలు, చేయాల్సిన అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన తనకు ఉందని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానిక స్టేట్ బ్యాంకు ఎదురుగా నిర్మించిన సులభ్ కాంప్లెక్స్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపానని అన్నారు. రూ.కోట్ల నిధులతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని అన్నారు. రాష్ట్రంలో రూ.కోట్ల విలువైన పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారని అన్నారు. దీంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిందని అన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం 20ఏళ్ళ వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.కోట్ల విలువైన పనులు చంద్రబాబు ప్రారంభిస్తే ఆ పనులు అన్నిటిని రద్దుచేసి అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రూ.300 కోట్ల అభివృద్ధి పనులు నిలిపివేసిన ఘనత వైసిపిదేనని అన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల వచ్చిన సందర్భంగా వరాల జల్లు కురిపించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ త్వరలో అమలు అవుతాయని పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రక్షిత నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మార్టూరు పట్టణంలో ప్రజలకు ఉపయోగపడేలా సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మార్టూరుకు చెందిన శ్రీరామ్ రామయ్య, గోవిందమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీరామ్ శేషగిరిరావు మార్టూరులో వాటర్ ప్లాంటుకు రూ.2 లక్షల విరాళం ఏలూరి చేతుల మీదుగా అందజేశారు.



హర్షిణి విద్యార్థులను అభినందిస్తున్న ఏలూరి

విద్యార్థులకు అభినందనలు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన మార్టూరు శ్రీ హర్షిణి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శాలువాతో సత్కరించి అభినందించారు. యాజమాన్యానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. జొన్నలగడ్డ భాను ప్రత్యూష (592), రావుల నీరజ్ (590), కృష్ణ కార్తీక్ (588)ను ప్రత్యేకంగా అభినందించారు.

పథకాల అమలులో పారదర్శకత పాటించాలి

ప్రజాశక్తి - బాపట్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన నిరుపేదలకు అందించే సంక్షేమ పథకాలు అమలులో పారదర్శకత పాటించాలని రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రతినిధి శ్రేయాఘోష్ అన్నారు. పథకాల అమలు తీరును పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం తూర్పు బాపట్ల సచివాలయాన్ని ఆమె సందర్శించారు. సచివాలయంలో అన్ని శాఖల సిబ్బంది ద్వారా పథకాల సమాచారాన్ని సేకరించారు. గ్రామాల్లో అమలు చేస్తున్న ఆరోగ్య, రైతులు, కౌలు దారులు కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మహిళా, శిశు సంక్షేమం, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, సచివాలయాల ద్వారా పౌరులకు అందించే సేవలు పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఐనంపూడి శ్రీనివాసరావు, గణాంకఅధికారి వాణి, ఉపగణాంక అధికారి దాసరి శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రేయా ఘోష్

చెవిటి, మూగ వైకల్యానికి శారీరక వైకల్య పరీక్షలట!

- ప్రత్యేక ప్రతిభావంతులకు అగౌరవం
- అధికారుల తీరుపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆగ్రహం

ప్రజాశక్తి - వేటపాలెం

రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు దివ్యాంగుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాడని మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ అమీర్ హంజా జడ్పీసీఈఓకు గురువారం ఫిర్యాదు చేశారు. వేటపాలెంకు చెందిన షేక్ ఆలీ బుడా చెవిటిచ మూగ వైకల్యంతో ఉన్నాడు. ఆయనకు ఎంపిడిఒ ఇచ్చిన నోటీసులో మాత్రం శారీరక వైకల్యం నిర్ధారణ పరీక్షలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈనెల 23న కొత్తపేటలోని ఒక దివ్యాంగు సోదరికి ఉదయం సచివాలయం నుండి ఒక ఫోను ద్వారా మీరు 9గంటలకు చీరాల ఏరియా వైద్యశాల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరవ్వాలని పేర్కొన్నారు. దానికి సచివాలయం దగ్గరకు వచ్చి నోటీసు తీసుకువెళ్లాలని చెప్పారు. తొమ్మిది గంటలకు హాజరవ్వాలని 10 గంటలకు ఫోను చేసి చెప్పడం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమేనని పేర్కొన్నారు. నాలుగు రోజులు ముందుగా దివ్యాంగులకు నోటీసులు ఇవ్వమని కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా అప్పటికప్పుడు నోటీసు ఇచ్చి దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. ఒక్కో సచివాలయం వారైతే అసలు సమాచారాన్ని ఇవ్వడం లేదని, దీనిని పర్యవేక్షించాల్సిన ఎంపిడిఒ రాజేష్ బాబు దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. గతంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆదేశాలున్న ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి కాకుండా నచ్చిన వారికి రుణాలు ఇచ్చే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, మదర్ థెరిసా సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రసూల్, బాణావత్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని అదేపల్లికి చెందిన కనపర్తి సన్నీ (17) కొల్లూరు ప్రైవేటు ఐటిఐ చదువుతూ గత కొన్ని రోజులుగా కడుపునొప్పికి చికిత్స పొందుతున్నాడు. నొప్పి తగ్గకపోవడంతో మనస్తాపానికి గురై బుధవారం రాత్రి భట్టిప్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో సికింద్రాబాద్ నుండి రేపల్లె వెళ్తున్న రైలు వస్తుండగా ట్రాక్‌పై బోర్ల పడుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి తెనాలి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విద్యార్థి మృతి ఘటనతో కొల్లూరు ఐటిఐ కళాశాల యాజమాన్యం గురువారం సెలవు ప్రకటించింది.

'బాలయేసు' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నగరం



జాస్మిత (590)

స్థానిక బాల యేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కైవశం చేసుకున్న సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ ఎల్సీ టామ్, హెచ్ఎం సిస్టర్ సంజీవ విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థి సిహెచ్ జాస్మిత 590 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచారని, ఎం అక్షయ్, జె జ్యోతిశ్రీ 570 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. 24 మంది పరీక్షకు హాజరుకాగా 500పైగా 16 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆరాధ్యుల గోపి ఉన్నారు.



ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభిస్తున్న మైనేని మురళీకృష్ణ

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - కొల్లూరు

మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ అండ్ ఈడబ్ల్యూఎస్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణను తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు జీవనోపాధి లక్ష్యంగా నిపుణులైన వారిచే 90 రోజులు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. తద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబానికి చేదోడుగా ఉండాలని అన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, ఎంపిడిఒ నరసింహారావు పాల్గొన్నారు.



బైకును తప్పించబోయి బోల్తాపడ్డ ట్రాక్టర్

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

బైకును తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలు పొలైన ఘటన మండలంలోని కలవకూరు సమీపంలోని చెరువు కట్ట వద్ద గురువారం చోటు చేసుకుంది. గోపాలపురంకు చెందిన సుబ్బయ్య ట్రాక్టర్ నడుపుకుంటూ రెడ్డిపాలెం వైపు వెళుతున్న సమయంలో బైకు అడ్డు రావడంతో తప్పించబోయి ఒక్కసారిగా ట్రాక్టర్ చెరువులోకి బోల్తా కొట్టింది. స్థానికులు గమనించి వెంటనే ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తిని బయటికి తీసి 108 వాహనానికి సమాచారం అందించారు. ఈఎంటి హరిబాబు ప్రథమ చికిత్సచేసిన అనంతరం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలిసెట్ హాల్‌టికెట్లు విడుదల

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు (ఎస్‌బిటెట్) ఏపీ పాలిసెట్ హాల్ టికెట్లు విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈనెల 30 బుధవారం రోజు పరీక్ష నిర్వహిస్తున్నారు. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్లను polycetap.nic.in అనే అధికారిక వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్లు కేవలం ఆన్లైన్ మోడ్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని సూచించారు. మరింత సమాచారం కోసం అధికారిక వెబ్ సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.



విమానాశ్రయ స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ, ఆర్డీవో లక్ష్మీప్రసన్న

విమానాశ్రయ స్థలం పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలోని అల్లూరు గ్రామంలోని విమానాశ్రయ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఫీజుబిలిటీ రిపోర్ట్ అనుసరించి భూసేకరణ ప్రక్రియను ప్రారంభించడం కోసం జేసీ వచ్చినట్లు తహశీల్దార్ మధుసూదన్‌రావు తెలిపారు. అల్లూరు, కొప్పోలు, ఆలూరు మధ్యలో సుమారు వెయ్యి ఎకరాలు ఎయిర్‌పోర్టు కోసం కేటాయించబడిందని తెలియజేశారు. ఆ స్థలంలోని వాన్‌పిక్ భూములను కూడా పరిశీలించినట్లు చెప్పారు. ఎయిర్‌పోర్టుకు సంబంధించిన స్థలానికి సంబంధించిన స్కెచ్‌ను జేసీకి వివరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, మండల సర్వేయర్ సుధీర్‌బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

- ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

- కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి-చీరాల

జమ్మూ కాశ్మీర్లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని, ఉగ్రవాదులను తుద ముట్టించాలని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య పేర్కొన్నారు. గురువారం టిడిపి ఆధ్వర్యంలో స్థానిక గడియారం స్థంభం సెంటర్‌లో ఉగ్రవాదుల చేతిలో అసువులు బాసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్లో పర్యాటకుల మీద కక్షపూరితంగా ఉగ్రవాదులు దాడులు చేయడం దారుణమైన విషయమన్నారు. ఉగ్రవాదుల పిరికిపంద చర్యలను దేశ పౌరులు ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. దేశ సమగ్రత శాంతి పద్ధతులకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పూర్తి చర్యలు చేపడుతోందన్నారు. ముందుగా మతులకు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, మించాల సాంబశివరావు, మల్లెల లలిత, పలువురు కౌన్సిలర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి-బాపట్ల



మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం బాపట్లలోని ప్రజాసంఘాల కార్యా లయంలో జరిగిన సిఐటియు జిల్లా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మేడేని జిల్లాలో ఘనంగా నిర్వహించాలన్నారు. ఎనిమిది గంటల పనివిధానం కోసం జరిగిన పోరాట ఫలితంగా మేడే సాధించుకున్నామన్నారు. పెట్టు బడి దారులు ఎనిమిది గంటల పని విధానానికి తిలోదకాలు ఇచ్చి 10 నుండి 14 గంటలు పని చేయిస్తున్నారని చెప్పారు. దీనికి నిరసనగా మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్అండ్‌టి సుబ్రహ్మణ్యం వారానికి 90 గంటలు పని చేయాలని, ఆది వారాలు కూడా పనిచేయాలని కార్మికవర్గానికి చెప్పటం అంటే పెట్టుబడిదారుల ధన దాహం ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలన్నీ కూడా మార్పులు చేస్తూ నాలుగు కోడ్స్‌గా చట్టాలను మార్చిందని, అవే అమల్లోకి వస్తే కార్మికుల హక్కులన్నీ కాలరాసినట్లేనని చెప్పారు. కార్మికులకు సంఘం పెట్టుకునే ప్రాథమిక హక్కు కూడా ఉండదని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు మే 20న సమ్మెకు పిలుపులిస్తున్నాయన్నారు. జిల్లాలో కార్మిక వాడలు, పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులతో విస్తత సమావేశాలు జరిపి... మేడే మే 20 జరుగుతున్న సమ్మెకు ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందార్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు నెలల పర్యంతం జీతాలు పెండింగ్ ఉన్నాయన్నారు. అంగన్వాడీ రంగంలో ఆయాలకు ప్రమోషన్స్ ఇవ్వటంలో రాజకీయ జోక్యం మితిమీరి పోతోందని, వీటిని అరికట్టాలని కోరారు. సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం వసంతరావు, టి వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాసరావు, ఎం.బుచ్చిరాజు, ధర్మరాజు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న డిఆర్‌ఒ

అందరికీ చదవడం, రాయడం నేర్పాలి: డీఆర్వో

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని డ్వాక్రా మహిళా సంఘాలలో ఉన్న చదువురాని మహిళలకు, అంగన్‌వాడీ ఆయాలు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్మికులలో చదువురాని వారికి చదవడం, రాయడం, నేర్పించడం కోసం ఉల్లాస్ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధరగౌడ్ తెలిపారు. వీరందరికీ చదవడం, రాయడం నేర్పించడంతో పాటు వారికి ఆర్థిక అక్షరాస్యతను, సాంకేతిక అక్షరాస్యతను అందజేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో సెర్ప్ ద్వారా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కమిటీ సభ్యులతో డిఆర్‌వో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొదటి విడతలో 15,268 మంది ఈ కార్యక్రమంలో నమోదు కాగా.. రెండో విడత ఉల్లాస్ కార్యక్రమంలో 31,228 మంది చదువు రాని వారిని నమోదు చేసుకుని, అక్షరాస్యులను చేయడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని డిఆర్‌వో తెలిపారు. స్వయం సహాయక బందాల మహిళలు, ఇతర అభ్యాసకులు రోజూ తరగతులకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా కమిటీలో ఉన్న అధికారులు తగిన కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహనరావు, నోడల్ అధికారి మధుసూదనరావు, డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం, మెప్మా పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్, ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ మూలస్తంభం

డాక్టర్ నూకసాని బాలాజీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ మూల స్తంభంగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి పేర్కొన్నారు. ఒంగోలు సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో గురువారం నేషనల్ లోకల్ గవర్నమెంట్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్‌ల సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, స్వయం పాలన ద్వారా అభివద్ధిని సాధించడమే గ్రామ స్వరాజ్ లక్ష్యమని తెలిపారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చేందుకు స్థానిక సంస్థలు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన సర్పంచులను గుర్తించి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవ పురస్కారాలు, ప్రశంసా పత్రాలను నూకసాని బాలాజీ అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి వసంత, జిల్లా కార్యదర్శి రాజమ్మ, కార్యవర్గ సభ్యులు రమేష్, ఇతర నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల నుండి సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను అడ్డుకోవడానికి

కార్మికవర్గం ఐక్యం కావాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఏవి నాగేశ్వరావు

ప్రజాశక్తి-చీరాల



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఏవి నాగేశ్వరరావు

కార్మిక హక్కులకు రక్షణ లేకుండా కార్మిక వర్గాన్ని అణచడానికి తమ దోపిడీని తీవ్రంగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, దీనిని అడ్డుకునేందుకు కార్మికులందరూ ఐక్యం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఏవి నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్టిడి వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో చీరాల బ్రాంచి సమావేశం బోయిన పోతురాజు అధ్యక్షుడు జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఏవి నాగేశ్వరావు మాట్లాడుతూ మే 20న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మంజుంధర్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లోనే కాకుండా నివాస ప్రాంతాల్లో కూడా మేడే జెండాలు ఎగరవేయాలని సూచించారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎం.వసంతరావు బ్రాంచీ కార్యదర్శి సుధీర్, ఐఎల్‌టిడి రాష్ట్ర అధ్యక్షుడు కె.సుధాకర్, భాస్కర్ తిరుమలరావు, రాష్ట్ర కోశాధికారి కాలేశా పాల్గొన్నారు.

ఎస్టీల గృహ నిర్మాణాలకు

ఆర్థిక సాయం అందించాలి..

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులైన ఎస్టీల గహ నిర్మాణాలకు ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. న్యూ ఢిల్లీకి చెందిన హాబిటాట్ ఫర్ హ్యుమానిటీ ఇండియా బందం గురువారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. కలెక్టర్ జె.వెంకట మురళిని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బందం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించింది. సమాజంలో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం గూడు కల్పించడం సంతోషదాయకమని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక స్తోమత లేక చాలామంది అర్ధాంతరంగా గహ నిర్మాణాలను నిలిపివేసిన విషయాలను బందంతో కలెక్టర్ చర్చించారు. అత్యంత నిరుపేదలకు ప్రభుత్వం సహాయం అందిస్తున్నప్పటికీ డబ్బులు లేక కొందరు అర్ధాంతరంగా నిర్మాణ పనులను నిలిపివేశారని వివరించారు. అలాంటి నిరుపేదలకు మీ వంతు ప్రోత్సాహం అందించాలని కోరారు. అత్యంత నిరుపేదలైన ఎస్టీల గహ నిర్మాణాలకు తమ సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హాబిటాట్ ఫర్ హ్యుమానిటీ ఇండియా డైరెక్టర్ జస్టిన్ జెబాకుమార్ తెలిపారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థల సహకారంతో ఎస్టీలకు సహాయం చేయాలని తమ సంస్థ నిర్ణయం తీసుకుందని వివరించారు. ఎస్టీ కాలనీలలో గహ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని తూర్పు లేఅవుట్‌ను కలెక్టర్‌తో పాటు బందం సభ్యులు సందర్శించారు. ఆయన వెంట జిల్లా గృహనిర్మాణ శాఖ పీడీ వై.వెంకటేశ్వరరావు ఉన్నారు.

మహిళల భద్రత కోసమే 'శక్తి యాప్'

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



'శక్తి యాప్'ను డౌన్ లోడ్ చేసుకున్న మహిళలు

శక్తి యాప్ వినియోగించడం వలన మహిళలకు మరింత భద్రత చేకూరుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శక్తి యాప్ వలన ఉపయోగాలు, అందులో నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, వినియోగించే విధానం తదితర అంశాల గురించి మహిళలకు, విద్యార్థినిలకు విస్తత అవగాహన కల్పించాలని "శక్తి బందాలను" జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని శక్తి బందాలు వారి పరిధిలోని కళాశాలలు, కోచింగ్ సెంటర్స్, వ్యాపార సముదాయాలు, మాల్స్, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు విధ్యార్థినులకు శక్తి యాప్ గురించి వివరించి వారి మొబైల్ లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకొనే విధంగా విస్తత అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఉమెన్ హెల్ప్ డెస్క్", పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బందిగా భావించే మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి "సఖి వన్ స్టాప్ సెంటర్" సేవల వినియోగం గురించి, అత్యవసర పరిస్థితులలో బాలబాలికలకు సంబంధించిన సమస్యలకు 1098, మహిళలకు సంబందించిన సమస్యలకు 181, పోలీస్ శాఖను సంప్రదించేందుకు 100,112, సైబర్ నేరాలకు గురైతే సంప్రదించవలసిన 1930, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందించడానికి 1972 హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి శక్తి బందాలు అవగాహన కల్పించాయి.